విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
9-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 130

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

- చీరసారెతో దంపతుల సత్కారం
- యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న కెసిఆర్
- మేడారం ఆహ్వాన పత్రికి అందచేసిన మంత్రులు

**గజ్వేల్, ప్రభాత సూర్య :** ఎర్రవెల్లిలోని తన నివాసానికి వచ్చిన మహిళా మంత్రులను భారత రాష్ట్రసమితి అధినేత కేసీఆర్ ఆత్మీయంగా పలకరించారు. అతిథి మర్యాదలతో పసుపు, కుంకుమ, చీర, తాంబూలాలతో సత్కరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ గురువారం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి.. మేడారం జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. మేడారం ప్రసాదం అందజేసి.. మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న జాతరను

మిగతా 2లో

## నిరుద్యోగులపై దమనకాండ దారుణం



- ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం
- జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం


- చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు రవాణా సౌకర్యం
- తెలంగాణలో విద్యా విధానంపై సిఎం రేవంత్ వివరణ
- హిమాచల్ విద్యామంత్రి రోహిత్ కుమార్ భేటీలో వివరాలు వెల్లడి



ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ విద్యా శాఖ మంత్రి రోహిత్ కుమార్‌క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు.

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది.

మిగతా 2లో




## భారత్‌పై పేలనున్న మరో బాంబ్

ఏకంగా 500 శాతం సుంకాల వింధింపునకు రెడీ

బిల్లును సిద్ధం చేసిన అమెరికా

2లో

## మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



## ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

- పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ
- అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
- ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం
- కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. 2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు.

## కృష్ణా జలాలపై పదేపదే రాజకీయాలు



- పాలమూరు-రంగారెడ్డికి విభజన చట్టంలో ప్రతిపాదన ఏదీ
- పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తోడితే కెసిఆర్ ఏం చేశారు
- కెసిఆర్ 229 టిఎంసిలు చాలని సంతకం పెట్టలేదా?
- బేసిన్లు లేవు..భేషజాలు లేవన్నదే కెసిఆర్
- జగన్‌తో కలసి ఏం మాట్లాడారో బయటపెట్టాలి
- ఆనాడు మేం నిలదీస్తే విమర్శలు చేశారు
- మీడియా సమావేశంలో బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

మిగతా 2,3లో

## రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు

- సీమ ఎత్తిపోతలపై దుష్ప్రచారం వెనక కుట్ర
- తెలంగాణకు దాసోహమన్న సిఎం చంద్రబాబు
- ఎపి ప్రయోజనాలు తాకట్టు పెట్టిన బాబు
- రేవంత్ రెడ్డితో బాబు రహస్య ఒప్పందం
- ఎస్ఎల్‌బిసితో 45 టీఎంసీలు తరలించేలా పనులు
- మీడియా సమావేశంలో జగన్ ఘాటు విమర్శలు

## హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి

టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు

అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని

## మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది.

## నకిలీ ప్రభుత్వ ఉద్యోగాలతో మోసం

ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో ఇడి దాడులు

ఇడి దాడులపై మండిపడ్డ బెంగాల్ సిఎం మమత

- మిగతా 2,9వ పేజీలో

## ఉపాధి పేరు మార్పుపై ఆందోళనలు

ఎఐసిసి పిలుపు మేరకు రాష్ట్రంలో నిరసనలు

కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు. కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చేందుకు, అదానీ-అంబానీలకు ప్రజలను కూలీలుగా మార్చేందుకు ఉపాధి హామీని రద్దు చేస్తున్నారని విమర్శించారు. వికసిత్ భారత్ కాదు.. సంక్షోభ భారత్‌ను సృష్టిస్తున్నారని మండిపడ్డారు. నల్ల చట్టాల విషయంలో క్షమాపణ చెప్పే వరకు వదల్లేదని.. ఇప్పుడు ఉపాధి హామీ విషయంలోనూ క్షమాపణ చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ ఆరోపించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తల పాత్రను ముఖ్యమంత్రి రేవంత్ కొనియాడారు. కార్యకర్తల కష్టం, త్యాగాలతోనే అధికారంలో ఉన్నామని.. వచ్చిన పదవులన్నీ కార్యకర్తలు ఇచ్చినవేనని చెప్పారు. అందుకే స్థానిక



సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో 66 శాతంపైగా కాంగ్రెస్ గెలిచిందని, మున్సిపల్ ఎన్నికల్లోనూ గెలవాలని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడినవాడు ఎప్పుడూ నష్టపోడని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులంతా కష్టపడి పైకొచ్చినవారేనని, పార్టీ అవకాశం ఇస్తే తనతోపాటు ఎవరికైనా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.

## ఉపాధి పేరు మార్పుపై ఆందోళనలు

హైదరాబాద్: ఏఐసీసీ సూచన మేరకు జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకిస్తూ నిరసనలు ఉధృతం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత 20 నుంచి 30వ తేదీల్లో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. నరేగా చట్టం గొప్పతనం వివరిస్తూ ప్రతి నియోజకవర్గానికి ఐదు వేల చొప్పున కరపత్రాలు పంపిణీ చేయాలని మార్గనిర్దేశర చేశారు. ప్రతి కరపత్రం గ్రామాలు, వాడవాడకూ చేరాలని సూచించారు. విదేశాల్లో ఉన్న వ్యక్తులు కూడా ఉపాధి హామీ పథకం గురించి ఆరా తీశారని పేర్కొన్నారు. ఈ పథకం గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారని చెప్పుకొచ్చారు.జీ రామ్ జీ చట్టంతో పేదల హక్కు కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా నిరసనలు చేస్తూ డీసీసీలు గ్రామసభలు నిర్వహించి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. జీ రామ్ జీ చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆయా జిల్లాల్లో బహిరంగ సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. డీసీసీ పదవి బాధ్యతగలదని.. అన్ని కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించాలని మహేశ్ కుమార్ గౌడ్ దిశానిర్దేశర చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ పై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ షాకింగ్ కామెంట్స్ చేశారు. జీ రామ్ జీ చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)



మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్లు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# భారత్‌పై పేలనున్న మరో బాంబ్

వాషింగ్టన్,జనవరి8(ఆర్ఎన్ఎ): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై మరో బాంబు వేసేందుకు రెడీ అవుతున్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందనే కారణంతో భారత్‌పై ఏకంగా 500 శాతం సుంకాలు విధించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. ఈ మేరకు కీలక బిల్లుకు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయంపై రిపబ్లికన్ సెనెటర్ లిన్స్ గ్రాహం ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. ట్రంప్‌తో జరిగిన భేటీలో పలు కీలక విషయాల గురించి చర్చలు జరిపినట్లు తెలిపారు. రష్యాపై ఆంక్షలు విధించే బిల్లుకు అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, ఈ బిల్లుపై వచ్చే వారం ఓటింగ్ జరగనుందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లో పుతిన్ చేస్తున్న దారుణాలకు రష్యా నుంచి చమురు కొనడం ద్వారా భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు పరోక్షంగా మద్దతు ఇస్తున్నాయని గ్రాహం ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా బిల్లు ప్రకారం ఆయా దేశాలపై 500 శాతం సుంకాలు విధించే అధికారం అమెరికాకు ఉంటుందని గ్రాహం తెలిపారు బిల్లు ఆమోదం పొందితే రష్యా నుంచి ఇతర దేశాలు చమురు కొనడం తగ్గుతుందని లిన్స్ గ్రాహం ఆశాభావం వ్యక్తం చేశారు. రష్యా నుంచి చమురు కొంటున్న దేశాల్లో ప్రస్తుతం చైనా మొదటి స్థానంలోనూ, భారత్ రెండో స్థానంలోనూ ఉన్నాయి. రష్యా నుంచి చమురు కొనడాన్ని ఆపించడానికి ట్రంప్ ఎన్నో ప్రయత్నాలు చేశారు. అందులో భాగంగానే భారత ఉత్పత్తులపై 50 శాతం సంకాలు విధించారు. అయినా భారత్ మాత్రం రష్యా నుంచి చవకగా వస్తున్న చమురును కొనుగోలు చేస్తూనే ఉంది. అందుకే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యాపై బెదిరింపులకు దిగారు. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై టారిఫ్‌లను విధించేందుకు సిద్ధమయ్యారు. ద్వైపాక్షిక రష్యా ఆంక్షల బిల్లుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు రిపబ్లికన్ సెనెటర్ లిండ్సే గ్రాహం పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోలు చేసినందుకు వాణిజ్య భాగస్వాములైన భారత్, చైనా, బ్రెజిల్‌లపై జరిమానా విధించేందుకు ఈ బిల్లును వినియోగించనున్నారు. గ్రాహం-బ్లూమెంటల్ బిల్లు ఆమోదం పొందితే, రష్యా చమురు లేదా యురేనియంను కొనుగోలు చేస్తున్న దేశాలపై 500శాతం వరకు సుంకాలు విధించడానికి అధ్యక్షుడికి అనుమతి లభిస్తుంది. బుధవారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశమయ్యానని గ్రాహం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ నెలల తరబడి చర్చిస్తున్న బిల్లుకు తన మద్దతు తెలిపారని అన్నారు. వైట్‌హౌస్ సీనియర్ అధికారి ఒకరు మీడియాతో మాట్లాడుతూ.. ఈ అంశాన్ని ధృవీకరించారు. వచ్చే వారం ప్రారంభంలో ఓటింగ్ జరగవచ్చని గ్రాహం అన్నారు. ఈ బిల్లుని హౌస్ ఆమోదిస్తే, ప్రస్తుతం పరిశీలిస్తున్న స్కేల్-బ్యాక్డ్ ప్రభుత్వ నిధుల ప్యాకేజీని వచ్చే వారం సెనెట్ చేపట్టనుంది.అంటే రష్యాపై ఆర్థికంగా ఒత్తిడి విధించేందుకు రూపొందించింది. గతంలో ఈ బిల్లులో కొన్ని సవరణలు చేపట్టాలని వైట్‌హౌస్ సూచించింది.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అంతేకాకుండా ఈ సభల వేదిక మీద నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత.. ఆరు గ్యారంటీలు, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది. అంతేకాకుండా.. ఆయా జిల్లాల్లోని స్థానిక సమస్యలతోపాటు పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తుందంటూ ఈ సందర్భంగా ప్రజలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. ఇంకోవైపు రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వ తీరును ఎండగడతామంటూ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఇందుకోసం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామంటూ ఆయన ఇప్పటికే మీడియా వేదికగా స్పష్టమైన ప్రకటన చేశారు. అలాంటి వేళ బీఆర్ఎస్ పార్టీ కంటే ముందే భారీ బహిరంగ సభలు నిర్వహించడం ద్వారా ప్రజల్లోకి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఆ దిశగా ఆ పార్టీ అగ్రనాయకత్వం వడివడిగా అడుగులు వేస్తోంది.

# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు. వారి ఉద్యోగ కాంక్షను ఆసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినాక బోడ మల్లన్న అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారుగ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మహిళా మంత్రులకు కెసిఆర్ ఆత్మీయ స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

సందర్శించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా.. తన ఇంటికి వచ్చిన ఆడబిడ్డలను ఆత్మీయంగా పలకరించి.. సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్ దంపతులు సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. కేసీఆర్ దంపతులు ఇచ్చిన తేనీటి విందు స్వీకరించిన మంత్రులు.. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తొలుత, ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్న మహిళా మంత్రులకు మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆహ్వానం పలికారు. తన ఇంటికి వచ్చిన రాష్ట్ర మహిళా మంత్రులను 'బాగున్నరా అమ్మ' అంటూ ఆత్మీయంగా పలకరించారు. వారికి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్, ఆయన సతీమణి శోభమ్మ వారికి అతిథి మర్యాదలు చేశారు. సంప్రదాయం ప్రకారం పసుపు కుంకుమలు, చీర, తాంబూలాలతో ఆ ఆడబిడ్డలను సత్కరించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా మేడారం ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ దంపతులు అందించిన తేనీటి విందును మహిళా మంత్రులు స్వీకరించారు. కాసేపు పరస్పర యోగక్షేమాల గురించి వారు మాట్లాడుకున్నారు. ఇష్టాగోష్టి

# మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు.. నలుగురు ఇక్ఫయ్ విద్యార్థుల దుర్మరణం**



రంగారెడ్డి:రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు. నక్షత్ర అనే యువతికి తీవ్రగాయాలయ్యాయి. అప్రమత్తమైన స్థానికులు వెంటనే యువతిని అత్యవసర చికిత్స ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘోర ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు.

# రాయలసీమకు ద్రోహం చేస్తున్న చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

అమరావతి: రాయలసీమ ఎత్తిపోతలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరువు కోరల్లో చిక్కుకున్న ప్రాంతానికి నీళ్లు ఇవ్వాలనుకుం న్నామని అన్నారు. రాయలసీమకు తాము తలపెట్టిన ఎత్తిపోతల.. సంజీవని లాంటిదని చెప్పుకొచ్చారు. నెల్లూరు, రాయలసీమ ప్రజలు చంద్రబాబును విలన్‌లా చూస్తున్నారని ఆరోపించారు. సీఎం సీట్లో కూర్చుని చంద్రబాబు ఏపీ ప్రయోజనాలను తాకట్టుపెట్టారని విమర్శించారు. గురువారం తాడేపల్లి ప్యాలెస్‌లో జగన్ మోహన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'సొంత రాష్ట్రాన్ని తన స్వార్థ ప్రయోజనాలకు తాకట్టుపెట్టారు. రాయలసీమ ఎత్తిపోతలపై రేవంత్ వ్యాఖ్యలే సాక్ష్యం. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో చంద్రబాబు రహస్య ఒప్పందానికి అధికార ముద్ర వేశారు. రాయలసీమ లిఫ్ట్ అవసరం లేదని మంత్రులు మాట్లాడుతున్నారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మ్లలెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు.

# పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు





**చౌటుప్పల్.జనవరి 08. ప్రభాత సూర్య :** విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చౌటుప్పల్ మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటమరాజు అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ఆదేశానుసారం చౌటుప్పల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి కాటంరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా తూప్రాన్ పేట గ్రామ పరిధిలోని ఎంజేపీటీ బాలికల,బాలుర పాఠశాల కళాశాలల్లో, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కళాశాలలో , చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాల బాలికల హాస్టల్, అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాల కళాశాలలో ,చౌటుప్పల్ లోని రెసిడెన్షియల్ బాలికల పాఠశాల కళాశాలలో, నేలపట్లలోని ఎస్సీ బాలుర వసతిగృహం లలోని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు మండల వైద్యాధికారి తెలిపారు.వైద్య శిబిరాలు నిర్వహించిన చోట విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు గుర్తించిన విద్యార్థులకు ఉచితంగా మందులు పంపిణీ చేసి , విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. అలాగే విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించి పౌష్టికాహారం తీసుకోవాలని వారికి సూచించారు.సీజనల్ వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సిహెచ్ కాటమరాజు, డాక్టర్ శివకుమార్,డాక్టర్ నరేష్, డాక్టర్ సౌజన్య, డాక్టర్ అనిత, మనోహర్, సిహెచ్ ఓలు ప్రణతి,పారిజాత, రజిత,జ్యోతి, పి.హెచ్.ఎన్ లు ఎం శశికళ, ఎంఎల్ హెచ్పీలు సత్యనారాయణ, పారిజాత, హెచ్ఈఓ శశికళ, ఝాన్సీ, ఆశా సిబ్బంది సిహెచ్ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధి చేసి నిరూపిస్తాము.

## మెదక్ ఎంపీ రఘునాథరావు




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 08:** మెదక్ జిల్లాలో ఉన్న మూడు మున్సిపాలిటీలకు మూడింటిని భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా కృషి చేయాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నర్సాపూర్ ఇప్పటికే ఆరుగురు కౌన్సిలర్లు ఉన్నారని వచ్చే ఎన్నికల్లో వాటి సంఖ్య రెండు డిజిట్లకు పెంచాలని సూచించారు. అందరూ కలిసికట్టుగా ఉండి ఎన్నికల్లో బరిలో ఉన్న వారికి సహకరించి గెలిపించుకునే బాధ్యత ఉందన్నారు.ప్రతి ఒక్కరు తరచుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి కలవాలన్నారు. శక్తి కేంద్రాల ఇన్చార్జిలు కూడా అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలలో తమ సత్తా ఏందో చూపించాలని చెప్పారు. సంక్రాంతి పండుగ ముందు ప్రతి మహిళను కలిసి ముగ్గులు పంచి ఒక గులాబీ పువ్వు ముగ్గు ఇంటిముందు వేయాలని ప్రాధేయపడమని పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈరోజు నుండి ప్రతి ఒక్కరు ఎన్నికలు ముగిసే వరకు కలశి మెలసి ఉండి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 31 లోగా మున్సిపాలిటీలో ఎన్నికలు నిర్వహించకపోతే 950 కోట్ల రూపాయలు కేంద్ర నిధులు తిరిగి వెలుగుతాయని ఉద్దేశంతోనే ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలు నిర్వహించే సంస్కృతి తెలవదని అన్నారు. నర్సాపూర్ ప్రజలందరూ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కేంద్రం నుండి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నరసాపూర్ పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాసు మల్లేష్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో మత దాడులను ఖండిస్తున్నాం. -కట్టెల



**యాదాద్రి భువనగిరి, జనవరి 08(ప్రభాత సూర్య):** బంగ్లాదేశ్ లో గత కొన్ని సం,,రాలుగా మైనార్టీలైన హిందూ ప్రజలపైన జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని విద్యావంతుల వేదిక నాయకులు, న్యాయవాది కట్టెల లింగస్వామి పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మైనార్టీ మత ప్రజలపైన దాడులు రోజురోజుకు పెరగడం పెరుగుతున్న మతోన్మాదా నికి నిదర్శనమని ఆయన అన్నారు. జాత్యహంకార దాడులు, మత అహంకార దాడులు ప్రపంచ ప్రజల మధ్య సోదర భావాన్ని దెబ్బ తీస్తున్నాయని, మానవత్వానికి మంటలు రాజేస్తున్నాయని అన్నారు. ఆధిపత్యం కోసం మనుషులను చంపే మతం అసలు మతమే కాదని, ఏ మతం కూడా తోటి మనుషులను చంపమని చెప్పలేదని అది వారి మతానికే వ్యతిరేకమని ఆయన అన్నారు.ఏ దేశంలోనైన మతం పేరుతో, కులం పేరుతో, జాతి పేరుతో జరిగే దాడులను మానవత్వం ఉన్న ప్రజలందరూ ఖండిచాల్సిందేనని అన్నారు. మతం మత్తు తలకెక్కితే అది ఉన్మాదంగా మారి, ఇలా మనుషులను హత్యలు చేయిస్తుందని అన్నారు. మానవత్వం ఉన్న ప్రతీ మనిషి కులం పేరుతో, మతం పేరుతో, జాతి పేరుతో జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించాల్సిన అవసరం నేడు ఉందన్నారు. అందులో భాగంగానే బంగ్లాదేశ్ లో మతం పేరుతో హిందూ ప్రజల పైన జరుగుతున్న దాడులను ప్రతీ ఒక్కరు ఖండించాలని ఆయన అన్నారు.

## ఘనంగా శ్రీగిరి సుధాకర్ జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రభాత సూర్య) :** తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ రాజకీయ, వ్యాపారవేత్త శ్రీగిరి సుధాకర్ రావు పుట్టినరోజును పురస్కరించుకొని అభిమానులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కాలనీ వాసుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుధాకర్ రావు పుట్టినరోజు సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికెపూడి గాంధీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్, శేర్లింగంపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు అరికపూడి గాంధీ మాట్లాడుతూ రాజకీయంగాను, వ్యాపార రంగంలో దినదిన అభివృద్ధి చెందుతూ పలువురికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఆనందదాయ కమని అన్నారు. అలాగే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాల ని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.





## విశ్వ కర్మ సంఘం క్యాలండర్ ఆవిష్కరించిన దౌల్తాబాద్ సర్పంచి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనశక్తి 08:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం నస్తీపూర్ కాలనీలోని రామాలయంలో గురువారం దౌల్తాబాద్ విశ్వ కర్మ సంఘం క్యాలండర్ ను దౌల్తాబాద్ సర్పంచి వావిలాల సంగీత నర్సింలు ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా విశ్వ కర్మ సంఘం వారు ఐక్యమత్యంగా ఉంటూ ముందుకు వెళ్తే శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం నిర్మాణం కోసం స్తలం ఇవ్వడానికి తనవంతు కృషి చేస్తా అన్నారు.అదేవిధంగా ఆలయ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం కూడా చేస్తామని దౌల్తాబాద్ సర్పంచి వావిలాల సంగీత నర్సింలు తెలిపారు.అనంతరం విశ్వ కర్మ టీవీ చానల్ ఎండి నరసింహ చారి మాట్లాడుతూ సంఘం సభ్యులు కలిసి కట్టుగా ఉండి ముందుకు సగాలన్నారు.భవిష్యత్తులో సామాజిక కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శేఖర్ చారి,కార్యదర్శి సత్యనారాయణ చారి, నస్తీపూర్ సర్పంచి ప్రమీల సాయిలు,కాసాల సర్పంచి కోటంల వెంకటేష్,విశ్వ కర్మ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సాయి శ్రీ కాలనీ లో సుగాలి బిర్యాని - నిర్వాహకులు కృపారావు కవిత




**నల్గొండ -ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణ కేంద్రంలో సాయి శ్రీ కాలనీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయ సమీపంలో గురువారం నిర్వాహకులు కృపారావు కవిత, రాంపాక నాగయ్యలు ప్రారంభించి మాట్లాడారు. సుగాలి బిర్యాని గుంటూరు బ్రాండ్ మంచి రుచి, నాణ్యత తెలుగు రుచులు, నాటుకోడి, వివిధ రకాల చేపల పులుసు క్యాటరింగ్, వివిధ ఫంక్షన్లకు ఆర్డర్లు బిర్యానీ అందిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థి,ఉద్యోగి ఐడి కార్డు పై ఐదు శాతం రాయితీ ఇవ్వబడునని పూర్తిగా నాన్ వెజ్ లభిస్తుందని అన్ని రుచులు వేరు గుంటూరు సుగాలి బిర్యాని రుచి వేరు అని పట్టణ గ్రామీణ కస్టమర్లు ఒకసారి సందర్శించి రుచిని ఆస్వాదించి ఆశీర్వదించాలని ఈ పారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తి బాట లో విద్యుత్ అధికారుల పర్యటన

### సమస్యలపై అధికారులకు స్థానిక ప్రజల వినతిపత్రం

### సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామన్న అధికారులు



**కూకట్ పల్లి, జనవరి 08 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ ప్రగతి నగర్ లో ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బస్తీ బాటలో భాగంగా విద్యుత్ అధికారులు డిఈ, ఏడి, ఏఈ గురువారం పర్యటించారు. ఇందులో భాగంగా ప్రగతి నగర్ లో ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై అధికారులకు వివరించారు. కొత్త వీధి స్తంభాలు, కొత్త ట్రాన్స్ఫారం కొరకు వినతి పత్రం అందించారు. ఈ యొక్క కార్యక్రమంలో వెల్ఫేర్ అధ్యక్షులు భూమల అశోక్, ప్రధాన కార్యదర్శి జిట్టా సునీల్ కుమార్ యాదవ్, సభ్యులు ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ కొలుకుల జగన్...

**కుత్బుల్లాపూర్, జనవరి 08 (ప్రభాత సూర్య) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని గురువారం సోమయ్య నగర్ అంబేద్కర్ మార్గ్ సీ సీ రోడ్స్, యు జి డి సమస్యలపై డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీ సీ రోడ్డ్ పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో గణేష్, యాదగిరి, సతీష్, దుర్గేష్, రాములు, సునీల్ రెడ్డి, నరేష్, రాజు, బస్తీ వాసులు పాల్గొన్నారు.



# బివిఆర్ఐటి కళాశాలలో రెండవ జాతీయ స్థాయి కాంక్రీట్ కానో పోటీలు..





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి08:** బి.వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ 2వ సారి జాతీయ స్థాయిలో “విష్ణు నేషనల్ కాంక్రీట్ కానో” వి ఎం సిసిసి 2026 ని రెండో రోజు ఫైనల్ రేసింగ్ పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో దేశవ్యాప్తంగా 34 ఇంజనీరింగ్ కాలేజీలు కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, చత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో గల ప్రముఖ ఐఐటీ, ఎన్ఐటీ, ప్రైవేట్ యూనివర్సిటీ, ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల లైన కేరళ సెయింట్ గెట్స్ కొట్టాయం, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ త్రివేంద్రం, కర్ణాటక లింగరాజప్ప ఇంజనీరింగ్ కాలేజీ, ఐఐఐటీ బాసర, ఎస్ ఆర్ కే ఆర్ భీమవరం, సీబీఐటీ, బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ,, సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ విజయవాడ, జె ఎన్ టీయూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ,హైదరాబాద్, ఐఐఐటి బాసర, విష్ణు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, విష్ణు ఇంజనీరింగ్ కాలేజీ ఫర్ విమెన్, విజ్ఞాన భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, వర్ధమాన్ ఇంజనీరింగ్ కాలేజీ, బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మొదలైన ఇంజనీరింగ్ కాలేజెస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె వి విష్ణు రాజు మాట్లాడుతూ ఈ పోటీలు సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వారి ప్రతిభను ప్రదర్శించేందుకు ఒక అద్భుతమైన అవకాశం గా మారుతుందని చెప్పారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగం పట్ల గర్వం కలిగించడం. హైడ్రో డైనమిక్స్, డిజైన్, కాంక్రీట్ మెటీరియల్స్, మిక్స్ డిజైన్లలో ప్రాక్టికల్ జ్ఞానం పెంపొందించడం. సివిల్ ఇంజనీరింగ్ వివిధ సాంకేతిక కోణాలను అన్వేషించేం దుకు విద్యార్థులను ప్రోత్సహించడం. ఆవిష్కరణ, సమ గ్రత, మార్పు ద్వారా ఒక స్థిరమైన భవిష్యత్ నిర్మాణానికి సహకరించడం. విద్యార్థులకు వినోదాన్ని కలిగించడంతో పాటు, నేర్చుకునే ప్రక్రియలో ఆనందాన్ని, ఆత్మవి శ్వాసాన్ని పెంపొందించడం అనేవి ముఖ్యమైనవని తెలియజేశారు. పడవల ఇంజనీరింగ్ డిజైన్ పాల్గొనే వారి నైపుణ్యం విద్యారులతో మాట్లాడి తెలుసుకున్నారు. తర్వాత ఎండ్యూరెన్స్ రేస్ పడవల పోటీ లకు జెండా ఊపడం ద్వారా అధికారికంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథిగా డాక్టర్ అనిల్ కుమార్ చిలకపాటి, ప్రొఫెసర్, డిపార్ట్మెంట్ అఫ్ ఆర్కిటెక్చర్ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, విజయవాడ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇటువంటి పోటీలు నిర్వహించడం చాలా కష్టమైనప్పటికీ దేశవ్యాప్తంగా విద్యార్థులు పాల్గొనడం అటువంటి వసతులు కలిపిస్తున్న మొట్టమొదటి సివిల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ బీవీఆర్ఐటీ కావడం చాలా సంతోషమని తద్వారా విద్యార్థులు నిజజీవిత పాఠాలు సాంకేతిక నైపుణ్యం, టెక్నాలజీ అనుసంధానం వృత్తిపట్ల విద్యార్థులకు మంచి క్రమశిక్షణ పోటీ తత్వం అలవడుతుందని తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు.డ్రోన్స్ ద్వారా ఈ ఎండెరెన్స్ ఫైనల్ పోటీలను పర్యవేక్షించి విజేతలకు విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. 01.మొదటి బహుమతి: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, ఐఐఐటీ బాసర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. 50,000/-02. బి వి రాజు ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (బి వి ఆర్ ఐ టి) సివిల్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. 30,000/-03. మూడవ బహుమతి: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ, ఐఐఐటీ బాసర ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు. 20,000/-విజేతలైన ఇంజనీరిం గ్ కాలేజీల విద్యార్థులకు మెరిట్ అధారంగా ఒక లక్ష 75 వేల నగదు బహుమతుల ప్రధానం చేశారు. విజేతలను కాలేజ్ యాజమాన్యం, డైరెక్టర్, ప్రిన్సిపాల్, సివిల్ విభాగ అధిపతి అభినందించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్, డా. లక్ష్మ ప్రసాద్ గారు, ప్రిన్సిపాల్ డా.సంజయ్ దూబే, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్, కన్వీనర్ అఫ్ ది ప్రోగ్రామ్ డాక్టర్ ఎస్ . కృష్ణారావు గారు అన్ని విభాగాల హెచ్ఓడిలు, డీన్స్ సివిల్ ఇంజనీరింగ్ అసోసియేట్ హెడ్ అఫ్ ది డిపార్ట్మెంట్ డాక్టర్ విజయ్ కుమార్, కోకన్వీనర్, సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు వివిధ ఇంజనీరింగ్ కాలేజీ ల విద్యార్థులు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజర్ బాపిరాజు , సురేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ , ప్రిన్సిపాల్ సంజయ్ దూబే పాల్గొన్నారు.

# కనువిందు చేసిన రంగవల్లులు.. విశాల భారతిలో సంక్రాంతి వేడుకలు

## తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు.. అలరించిన రంగవల్లులు .. విద్యార్థుల్లో ఉత్సాహం నింపిన సంప్రదాయ వేడుకలు





**చౌటుప్పల్, జనవరి 8. ప్రభాత సూర్య :** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణంలోని విశాల భారతి హైస్కూల్లో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీల సంబరాలు అంబరాన్నంటాయి. చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నేతృత్వంలో నిర్వహిస్తున్న విశాల భారతి హై స్కూల్ నందు సంక్రాంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. సంక్రాంతిని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు అత్యంత ఉత్సాహంతో పాల్గొని, రంగురంగుల పూలతో, విభిన్న రకాల రంగులతో తీర్చిదిద్దిన రంగవల్లులు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తమలోని సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వేసిన ఈ ముగ్గులు సంక్రాంతి శోభను రెట్టింపు చేశాయి. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు మన పండుగల విశిష్టతను తెలుసుకోవాలని ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుంది

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి







**భువనగిరి, జనవరి 08(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో బర్రె హేమలత గంగారం శరత్ కుమార్ అనారోగ్యానికి గురై వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేసుకోవడం కోసం ఎక్కువ మొత్తంలో వైద్య ఖర్చులు పెట్టుకున్న వారికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి కోసం స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకున్న వారికి గురువారం భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అనుకోకుండా ప్రమాదాల గురై మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేసుకొని వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చులు చేసుకున్న వాళ్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోకుండా ఆర్థిక భరోసా కల్పించాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజల జీవితాలలో ఎంతో వెలుగును నింపుతుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో గత రెండు సంవత్సరాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంత మంది అప్లై చేసుకుంటే అంత మందికి మంజూరు చేయించడం జరిగిందని అన్నారు పేద ప్రజలను ఆర్థికంగా నష్టపోకుండా వాళ్లను ఆర్థికంగా బలోపేతం చేయడం ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పెంచి పేద ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ బర్రె మహేందర్ కసరబోయిన సాయి నరేందర్ గోపి బాబు నువ్వుల రాజు ప్రభాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది





# అట్టహాసంగా ప్రారంభమైన జాస్ టాలెంటో ఫీయెస్టా

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

### విద్యార్థుల శక్తి నైపుణ్యాలను ప్రదర్శించే వేదిక అయిన జాస్ టాలెంట్ ఫియోస్టా

### ప్రెసిడెన్సి గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్ పర్సన్ తీగల జయలక్ష్మ

**భువనగిరి,జనవరి 08 ( ప్రభాత సూర్య ):** నర్సరీ నుంచి హైస్కూల్ వరకు విద్యార్థుల ప్రత్యేక ప్రతిభలను వెలికితీసేలా ‘జాస్ టాలెంటో ఫియెస్టా సుమంగళి ఫంక్షన్ హాల్ గురువారం రోజున అట్టహాసంగా ప్రారంభమయ్యాయి . ఈ సందర్భంగా ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్ చైర్మన్ తీగల జయలక్ష్మ మాట్లాడుతూ కళలు, విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, ఆలోచనా శక్తి వంటి నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం ఉన్నదని. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభలను వెలుగొందించి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రముఖులు విచ్చేసి తిలకించారు. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

# కొండ విజయ్ చే స్పందన సేవా సంస్థ వారికి ఐడి కార్డుల పంపిణీ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** హెూప్ ఫౌండేశన్ ఫౌండర్ చైర్మన్ కొండ విజయ్ స్పందన సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి చేతుల మీదుగా స్పందన సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ముల శ్యామ్ ఆధ్వర్యంలో నూతనంగా జాయిన్ అయినా వారందరికీ ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండ విజయ్ మాట్లాడుతూ స్పందన సేవా సంస్థ కార్యక్రమాలు బాగున్నాయని మరింత సేవ చేయడానికి, ఆహార పంపిణీ కొరకు కిరాయి వాహనాలపై ఆధారపడే సంస్థ కొరకు త్వరలోనే ఓమ్ని లాంటి బండి కొని పెడతానని హామీ ఇవ్వడం జరిగింది. వారికి ఈ సందర్భంగా సంస్థ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు సంస్థ సభ్యులు తెలియజేశారుఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ. షేక్ సలీం,ట్రెజరర్. అలిగే వినోద్, బేగారి ఆనంద్,రాంబాబు, రవి, అశోక్, లాలూ ప్రసాద్, మల్లేష్ యాదవ్, షేక్ హాజీ, పెండ్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమా ఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆరోగ్యకరమైన నేర రహిత సమాజం కోసం మద్యపానాన్ని నిషేధించాలి మత్తు పదార్థాలను నిర్మూలించాలియువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలిఅనే నినాదంతో మియాపూర్ 108 డివిజన్ పరిధిలో వాడవాడన 8వ తేదీ నుండి 13 జనవరి వరకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారంరోజు ముజాఫర్ అహ్మద్ నగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను నిర్ణయించారు. విజేతలకు స్థానిక మియాపూర్ సెక్టర్ ఎస్సై సవిత, శిరీష రెడ్డి చేతుల మీదుగా మెమంటోస్ అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు తాండ్ర కళావతి,అంగడి పుష్ప, వల్లేపు అనిత, శివాని, సుల్తానాబేగం,రజియాబేగం, స్థానిక మహిళలు మహిళలు హాజరై విజయవంతం చేశారు.





# తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 08(ప్రభాత సూర్య) :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను డార్మెటరీస్ విద్యపై సమీక్ష చేస్తూ ప్రతి గదిని పరిశీలించి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారం చేస్తామని స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది.స్నానాల గదులు సరిపడినందున లేనందున తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని అదేవిధంగా తరగతి గది డార్మెంటరీ రూమ్ ఒకటే కావడం వల్ల అసౌకర్యం ఏర్పడుతున్నదని దీనివల్ల విద్యార్థుల విద్యకు ఆటంకాలు ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారని. ఇట్టి సమస్యలను స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది. మెనూ ప్రకారమే వంటలు వండించి విద్యార్థులకు పౌష్టికంగా ఆహారము అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గ్రామ ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు కట్ల వనజ భాస్కరాచారి, బలుగూరి శివకుమార్, సూరపల్లి వెంకటేశం, పందుల యాదగిరి గౌడ్, సింగం భాస్కర్, సింగపంగా ప్రశాంతి రమేష్, సభావాత్ రఘు, కాంగ్రెస్ నాయకులు భూపతి బలరాములు, గునిగంటి రాజు గౌడ్, సింగం కృష్ణ, హర్షి. సాదక్ ఖురేషి. తదితరులు పాల్గొన్నారు.



# రాచకొండ ఫుడ్ కోర్ట్ హెూటల్ ను ప్రారంభించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి ఇ.ఎల్.వి భాస్కర్

**సంస్థాన్ నారాయణపురం,జనవరి 08(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం చౌరస్తాలో రాచకొండ ఫుట్ కోర్ట్ హెూటల్ ను ప్రారంభించిన ఇ.ఎల్. వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెూటల్లో నాణ్యతతో కూడిన రుచికరమైన రుచిని అందించాలని హెూటల్ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ.ఎల్. వి అశోక్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,సర్పంచ్ పల్లె మల్లారెడ్డి బండమీది కిరణ్, పట్నం బాలకృష్ణ, కట్ల భాస్కరాచారి, వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ :ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 08(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నంత పాఠశాలను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామి సందర్శించారు. విద్యార్థినిలతో కలిసి పాఠశాలలో పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలు, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్, పాలకవర్గం సభ్యులు. అనంతరం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మ లింగస్వామిని పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డ్ మెంబర్లు కట్ల భాస్కరాచారి, పందుల యాదగిరి, బల్గూరి శివ, సభావాత్ రఘు, సింగపంగా రమేష్, సూరపల్లి జనార్ధన్, భూపతి బలరాం,సికిల మెట్ల సాయి, హర్షద్, సాదిక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన ఆఫీసర్స్

## సమస్యలపై అడిషనల్ కలెక్టర్ ని కలిసిన ఖమ్మం జిల్లా కమిటీ



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ తెలంగాణ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ని కలిసి జివో 29 (29-03-2025)ప్రకారం గ్రామ పాలన ఆఫీసర్స్ గా నియామకం అయినటువంటి పూర్వ వీఆర్ఏ / వీఆర్వోల సమస్యలలో భాగంగా పూర్వ వీఆర్ఓలకు రావలసిన డిఏలు ఇంక్రిమెంట్లు జివో నెంబర్ 94(02-06-2017)ద్వారా పూర్వ వీఆర్ఏలకు రావలసిన తెలంగాణ ఇంక్రిమెంట్ సంబంధిత విషయాలపై జిల్లా కలెక్టర్ ని జాయింట్ కలెక్టర్ ని డిటీవో లను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మనం ఎదుర్కొంటున్న సమస్యలపై జాయింట్ కలెక్టర్ స్పందిస్తూ రావాల్సిన డీఏలు ఇంక్రిమెంట్ల విషయంలో డిటీవో కి సూచనలు అందిస్తామని అలాగే కలెక్టర్ దృష్టిలో ఉంచుతామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చీమల నాగేంద్రబాబు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ రాష్ట్ర కార్యదర్శి యం కోటేశ్వరరావు జిల్లా జనరల్ సెక్రెటరీ కె బాలమురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ జనసమితి అధ్యక్షులు కోదండరాం ఖమ్మం జిల్లా పర్యటన విజయవంతం చేయండి

## టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు



**ఖమ్మం (సూర్య ప్రతినిధి):** ఈ నెల 18న తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం పర్యటన విజయవంతం చేయాలని టీజెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు పిలుపునిచ్చారు. నిన్న ఖమ్మం లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఈ నెల 18న నేలకొండపల్లి మండల కేంద్రంలో జరగబోయే సభకు పార్టీ అధ్యక్షులు కోదండరాం హాజరు అవుతారని పార్టీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులను మరియు జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ సభను జయప్రదం చేయాలని నాయకులకు దిశ నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మరియు ప్రభుత్వ పథకాలలో అర్హులైన టీజెఎస్ కార్యకర్తలకు న్యాయం జరుగట్లేదని వారికీ లబ్ది చేకురే విధాంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భట్టు రాజేందర్ నాయక్ మాదాసు శ్రీను బేరెల్లి వాసు వెంకటరెడ్డి రాములు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# యు ఎఫ్ జె ఆధ్వర్యంలో యువ చైతన్యం - పాల్గొన్న అడిషనల్ ఎస్పీ జి. రమేష్

**నల్గొండ -ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం మిర్యాలగూడ రోడ్ రాంనగర్ పార్క్ నల్గొండ ఎదురుగా యు ఎఫ్ జె బిల్డింగ్ లో యు ఎఫ్ జె కాంపిటీట్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వి. ప్రశాంత్ రెడ్డి సభ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాను సౌజన్యంతో గురువారం యువ చైతన్యం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నలగొండ అడిషనల్ ఎస్పీ హాజరయ్యి మాట్లాడారు. ఈ సందర్భంగా యువతలో దేశభక్తిని మేల్కొల్పి క్రమశిక్షణ అలవర్చుతూ దేశసేవ వైపు యువత ప్రేరేపితం కావాలని యువతకు అవగాహన కార్యక్రమంలో పిలుపునిచ్చారు. యు ఎఫ్ జె కాంపిటేట్ కోచింగ్ సెంటర్ రైల్వే, ఎస్ ఎస్ సి, డిఫెన్స్, బ్యాంకింగ్, పోలీస్ మరియు జేఎల్ఎం లలో నిరుద్యోగులకు నిబద్ధత, క్రమశిక్షణ తో కూడిన గుణాత్మకమైన కోచింగ్ ఇచ్చి అనేక మంది నిరుద్యోగులను ఉద్యోగులకు తీర్చిదిద్దిన ఏకైక సంస్థ యు ఎఫ్ జె తెలిపారు. ఉద్యోగులు సాధించిన అభ్యర్థులకు సన్మానం చేసి జ్ఞాపికను అందజేశారు. చెడు మార్గాలకు నమస్కారం ఇవ్వద్దని, మంచిని స్వీకరించి క్రమశిక్షణ పద్ధతి గల వ్యక్తిగా ఉండి తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని గ్రామీణ, పట్టణ, ప్రాంతా యువతి యువకులు మీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేశ సేవలలో పాల్గొనాలని తెలిపారు. యు ఎఫ్ జె. కాంపిటేట్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ వి. ప్రశాంత రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో త్వరలో భారీ స్థాయి నోటిఫికేషన్ రానున్నాయని ఎస్ఐ, కానిస్టేబుల్స్, గ్రామస్థాయి రెవిన్యూ ఆఫీసర్, పోస్టులు గ్రూప్స్, ఎఫ్సి ఓ, ఆర్ ఆర్ బి, అవకాశం నిరుద్యోగులు సద్వినియోగంచేసుకొని ఉద్యోగులుగా మారాలని తెలిపారు. గత నోటిఫికేషన్ లో ఎంతోమందికి సిఆర్పిఎఫ్, బి ఎస్ ఎఫ్, సిఐఎస్ఎఫ్, వివిధ రంగాలలో జాబులు పొందారు. పోలీసు ఉద్యోగం ని ధ్యేయం పోరాడితే పొందడం ఖాయమని, జై జవాన్ జై కిసాన్ విద్యార్థులకు గొప్ప సువర్ణ అవకాశామని అడ్మిషన్ల కొరకు యు ఎఫ్ జె కాంపిటేట్ కోచింగ్ సెంటర్ ను సంప్రదించి పలు సందేహాలను నివృత్తి చేసుకోగలరు తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాకర్, ప్రభాకర్, ప్రసాద్, అశోక్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నల్గొండలో సోలిస్ ట్రాక్టర్ షోరూమ్ ప్రారంభం- డీలర్ సయ్యద్ అర్షద్




**నల్గొండ- ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం హైదరాబాదు రోడ్డులో గల గురువారం సోలిస్ ట్రాక్టర్ షోరూమ్ ను డీలర్ సయ్యద్ అర్షద్, కంపెనీ ఏపీ టీజీ కిషోర్, స్టేట్ హెడ్ సురేందర్ పాల్ సింగ్ ధనుంజయ రెడ్డి నరేందర్ లు ప్రారంభించి మాట్లాడారు. నేడు నలగొండలో లాంచ్ చేసినందుకు ఎంతో సంతోషదాయకం రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. సోలిస్ టాక్టర్ శక్తివంతమైన, మల్టీ స్పీడ్, ఆధునిక 20% ఎక్కువ టార్క్, 15% మైలేజ్, తడి మరియు పొడి పొలాలకు ప్రత్యేకం దీని యొక్క వేగం 39 km పీహెచ్ అభివృద్ధి చెందిన రైతులు మొదటి ఎంపిక, ఐదు సంవత్సరాలు వారంటీ శక్తివంతమైన ఇంజన్, 500 చమురు మార్పు విరామం అంతర్జాతీయంగా సోలిస్ ట్రాక్టర్లను 150 దేశాలు వినియోగిస్తున్నారని, ఇప్పుడు భారతదేశానికి దిగుమతి చేసుకుంటున్నామని రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయం చేసే రైతన్నలు సోలీస్ ట్రాక్టర్లను వినియోగించి నమ్మకం, నాణ్యత, మైలేజ్, అధిక దిగుబడి పంటలను పొంది రైతన్నలు లాభపేక్షంగా ఉండాలని సోలిస్ టాక్టర్ యజమాన్యం నల్గొండ వారు కోరారు ఈ అవకాశం పట్టణ గ్రామీణ రైతన్నలు సద్వినియోగం చేసి సంతోషంగా ఉండాలని తెలిపారు.





# సమాచార హక్కు చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య

**మంచిర్యాల, ప్రభాత సూర్య :** సమాచార హక్కు చట్టాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య వెల్లడించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రముఖ శిక్షణ సంస్థ డాక్టర్ ఎంసీఆర్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ (ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి.) "రైట్ టు ఇన్ఫర్మేషన్ చట్టం ఉ 2005 (ఆర్. టి. ఐ. చట్టం)"పై జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయాల భవన సముదాయంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన 2 రోజుల శిక్షణ కార్యక్రమానికి ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఉద్యోగులకు సమాచార హక్కు ( ఆర్.టి.ఐ.) చట్టం ముఖ్య ఉద్దేశాలు, చట్టంలోని ప్రధాన నిబంధనలు, మినహాయింపులు, అప్పీలు విధానం, ప్రజా సమాచార అధికారి (పి.ఐ.ఓ.), సహాయ ప్రజా సమాచార అధికారి (ఎ.పి.ఐ.ఓ.), ఫస్ట్ అప్పీలెట్ అథరిటీ (ఎఫ్.ఎ.ఎ.)ల బాధ్యతలు వంటి అంశాలపై వివరించారు. సమాచార హక్కు చట్టం ఆవిర్భావం, లక్ష్యాలు, పౌరుల హక్కులు, అభ్యర్థన దాఖలు విధానం, రుసుములు, కాలపరిమితులు, సమాచార మినహాయింపులు, వ్యక్తిగత గోప్యత – ప్రజాహిత అంశాలు, ఫస్ట్ అప్పీల్, సెకండ్ అప్పీల్ ప్రక్రియ, ఉత్తమ అమలు పద్ధతులు గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత పారదర్శక, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో సమాచార హక్కు చట్టం కీలక సాధనం కావడంతో, ఈ శిక్షణ ద్వారా సమాచార హక్కు చట్టం సమర్థవంతమైన అమలుకు అవసరమైన అవగాహన, నైపుణ్యాలు పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఆర్.టి.ఐ. రిజిస్టర్ పకడ్బందీగా నిర్వహించాలని, తద్వారా సంబంధిత నివేదికలు తయారు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ (శిక్షకుడు) కిషన్, ఎం.సి.ఆర్.హెచ్.ఆర్.డి., ఉద్యోగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు నిర్వహించాలి

### ఇంటర్ బోర్డు అధికారి భీమ్ సింగ్



**చౌటుప్పల్. జనవరి 8. ప్రభాత సూర్య :** త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, ప్రథమ,ద్వితీయ సంవత్సరపు వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఇంటర్మీడియట్ బోర్డు జాయింట్ సెక్రెటరీ ఉమ్మడి నల్గొండ జిల్లా స్పెషల్ అధికారి భీమ్ సింగ్ అన్నారు.గురువారం చౌటుప్పల్ కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలను, ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలను, ల్యాబ్ లను ఆయన సందర్శించి పరిశీలించారు.అనంతరం ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలపై అధికారులకు,కళాశాల ప్రిన్సిపల్ లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. రాబోయే ప్రాక్టికల్,థియరి పరీక్షలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.అబశ్రీశ్రీఇందులో భాగంగా జరిగే ప్రాక్టికల్ , థియరీ రెండు పరీక్షలకు తప్పనిసరిగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించ బడతాయని తెలిపారు. ప్రాక్టికల్స్ నిర్వహించే ప్రతి కళాశాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు,ల్యాబ్ పరికరాలుతో సహా అన్ని సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని ప్రిన్సిపాల్స్ కు సూచించారు.ఇందులో భాగంగానే పలు కళాశాలలోని ల్యాబ్ లను తనిఖీ చేసి పరిశీలించటం జరిగిందన్నారు. అంతేకాకుండా విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని సెంటర్లలో సరిపడా వసతులు ఉండేటట్లు ఏర్పాటు చేసుకోవాలని వారికి ఆదేశించారు. ఇంటర్ బోర్డు ఏర్పాటుచేసిన హాల్ టికెట్లలో ఎలాంటి తప్పులు ఉన్న సంబంధిత సెల్ నెంబర్లకు సమాచారం ఇవ్వడం జరిగిందని తెలిపారు.విద్యార్థులు తప్పులు ఏమైనా ఉన్నట్లయితే సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ కుసమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు.జనవరి 21న ఇంగ్లీష్ ప్రాక్టికల్ ప్రథమ సంవత్సరం,22 న ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షలతో పాటు,ఈనెల 24న పర్యావరణ పరీక్షలు కూడా నిర్వహించ బడతాయని తెలిపారు. అనంతరం ఫిబ్రవరి మొదటి నుండి ప్రాక్టికల్ పరీక్షలు ప్రారంభమవుతాయని తెలిపారు.అనంతరం ఫిబ్రవరి 25 నుండి థియరి పరీక్షలు ప్రారంభమవుతాయని అన్నారు.బోర్డు నిర్వహించే ప్రతి పరీక్ష సీసీ కెమెరాల పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో అధ్యాపకులు రాబోయే పరీక్షలకు పకడ్బందీ ప్రణాళిక నిర్వహించి విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులుగా తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ కళాశాలలో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్,ప్రతిభ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్,తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యం,ప్రాణాల రక్షణే ముఖ్యం







**టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి**

**రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా ఐబి నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన రవాణా శాఖ**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 08:** జాతీయ రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా గురువారం జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐబి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీలో వివిధ బైక్ షోరూం లకు చెందిన ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి జెండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ప్రాణాలు చాలా విలువైనవని, నిర్లక్ష్యంతో ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు.డీఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ, రోడ్డు సేఫ్టీ నిబంధనలను క్రమశిక్షణతో పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు నివారించవచ్చన్నారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరి కావాలని తెలిపారు.జిల్లా రవాణా అధికారి అరుణ మాట్లాడుతూ, రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి అరుణ, డీఎస్పీ సత్తయ్య గౌడ్, రవాణా శాఖ సభ్యులు తాహెర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, వివిధ బైక్ షోరూం ల ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దృష్టిలోపం గల వారి కోసం ప్రత్యేక శ్రవణ గ్రంథలయం ప్రారంభం






**రాష్ట్రంలోనే జిల్లాలో మొట్టమొదటిది.**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**అంధులు సౌండ్ లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలి.**

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 08 :** దృష్టిలోపం (విజువల్లీ ఛాలెంజ్డ్) గల వారికి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్య, సమాచారం సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో సంగారెడ్డి జిల్లాలో అంధుల శ్రవణ గ్రంథలయం (సౌండ్ లైబ్రరీ) ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య తెలిపారు.మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథలయంలో గురువారం అంధుల శ్రవణ గ్రంథలయాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య,శాసనసభ్యులు చింతా ప్రభాకర్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్యలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ సౌండ్ లైబ్రరీ ద్వారా దృష్టిలోపం గల వారు కంప్యూటర్ వినియోగం, పుస్తక పఠనం, ఇంటర్నెట్ బ్రౌజింగ్ వంటి కార్యకలాపాలను స్వయంగా నిర్వహించగలరని తెలిపారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో కంప్యూటర్‌ను పూర్తి స్థాయిలో ఆపరేట్ చేయడం, చదువు, అభ్యాసం, డాక్యుమెంట్ల వినియోగం వంటి పనులు సులభంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు.ఈ లైబ్రరీలో భారతీయ భాషల స్కాన్ అండ్ రీడ్ సౌకర్యం అందుబాటులో ఉందని



తెలిపారు. దీని ద్వారా విజువల్లీ ఛాలెంజ్డ్ విద్యార్థులు ముద్రిత పుస్తకాలను నేరుగా స్కాన్ చేసి చదవగలరని చెప్పారు. ఆఫ్‌లైన్‌తో పాటు గూగుల్ ఏఐ ఆధారిత ఆన్‌లైన్ విధానాలు కూడా అందుబాటులో ఉన్నాయని వివరించారు.దృష్టిలోపం గల వారి వినియోగానికి అనుగుణంగా 10 ఏంజెల్ ప్లేయర్లు (డీజీ ప్లేయర్లు) ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటి ద్వారా స్కాన్ చేసిన పుస్తకాలు, ఎడిటబుల్ ఫైళ్లు, పీడీఎఫ్ ఫార్మాట్లో ఉన్న పుస్తకాలను కాపీ చేసి వినియోగించుకోవచ్చని, కంప్యూటర్ అవసరం లేకుండానే తెలుగు, హిందీతో తదితర భారతీయ భాషల పుస్తకాలను ఆడియో రూపంలో వినే సౌకర్యం ఉందని, భారతీయ యాసతో స్పష్టంగా చదివే విధానం ఈ లైబ్రరీ ప్రత్యేక ఆకర్షణగా ఉందన్నారు. అలాగే బ్రెయిలీ ప్రింటింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంగ్లీష్ లేదా తెలుగు భాషల్లో ఉన్న పుస్తకాలను (పీడీఎఫ్, జేపీజీ లేదా ముద్రిత రూపంలో) బ్రెయిలీ లిపిలోకి మార్చి ముద్రించడం ద్వారా దృష్టిలోపం గల వారు బ్రెయిలీ లిపి ద్వారా పుస్తకాలను చదవగలరని వివరించారు.ఈ సౌండ్ లైబ్రరీ దృష్టిలోపం గల విద్యార్థుల విద్యా పురోగతి, స్వావలంబనకు తోడ్పడటంతో పాటు ఆధునిక సాంకేతికతను వారికి మరింత దగ్గర చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.శాసన సభ్యులు చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ఎక్కడా లేని విధంగా దృష్టిలోపం గల వారి కోసం జిల్లాలో శ్రవణ గ్రంథలయం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. దివ్యాంగులు ఈ సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ అంజయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆలోచన మేరకు ఈ సౌండ్ లైబ్రరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సద్వినియోగం చేసుకున్నప్పుడే దీని సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులు మరింత ముందుకు సాగాలని ఆకాంక్షంచారు.అంతకు ముందు లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలు నిర్వహించి, ప్రత్యేక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షమ శాఖ అధికారి లలిత కుమారి, జిల్లా గ్రంథలయ కార్యదర్శి వసుంధర, పంచాయతీ రాజ్ శాఖ డీఈ దీపక్, వివిధ దివ్యాంగుల సంఘాల ప్రతినిధులు, డీడబ్ల్యూఓ కార్యాలయ అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్

**నల్గొండ ప్రభాత సూర్య:** నల్గొండ పట్టణం చర్లపల్లిలో ఏర్పాటుచేసిన ప్రైవేట్ పాఠశాల కళాశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీటింగు ముఖ్యఅతిథిగా రోడ్లు మరియు భవనాల శాఖామాత్యులు పాల్గొన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాని, స్నేహభావం పెంపొందిస్తాయని ఆడుతూ పాడుతూ విద్యను అభ్యసించాలని ప్రతి సంవత్సరం ఈ విధంగా నిర్వహిస్తామని ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గేమ్స్ కన్వీనర్ కే. రవికుమార్, గేమ్స్ కో కన్వీనర్ రామ్మోహన్, రమేష్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, గణేష్, జోసెఫ్, జానారెడ్డి, జానయ్య యాదవ్, విద్యార్థిని విద్యార్థులు.



## ఎడిటోరియల్



# ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ


**ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. డాలర్ల పంటగా పేరు గడించిన ఆక్వా పరిశ్రమ వరుస ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలో రాష్ట్రానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోన్న ఆక్వా పరిశ్రమ మొత్తం మీద నష్టాల ఊబిలోకి వెళ్తోంది. మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన టారీఫ్ బాదుడుకు కుదేలైన ఏపీలోని ఆక్వా రంగం. ఎక్స్ ఫోర్టర్ల సిండికేట్‌కు మరింత నష్టపోయి లబోదిబో మంటోంది. ఇప్పుడు అనుకూలించని వాతావరణం మరో రకంగా దెబ్బతీసింది.**

నాణ్యత లేని సీడ్‌ను అంటగట్టిన హేచరీల నిర్వాకానికి ఆక్వా రైతులు మరింత నష్టాల ఊబిలోకి వెళ్లిపోయే పరిస్థితి దాపురించింది. నాణ్యత లేని సీడ్ కారణంగా రోజులు గడుస్తున్నా రొయ్యల ఎదుగుదల్లో ఎటువంటి మార్పు లేకపోగా పెట్టుబడి మాత్రం నీళ్లలో పోసినట్టుంది. నాసీరకం సీడ్‌ను చెరువుల్లో వేయడం ద్వారా పెట్టిన పెట్టుబడితోపాటు పంటకాల వ్యవధి నష్టపోతుండగా ఈ వైరస్ మూలాలు తొలగించుకునేందుకు డిస్ ఇన్ఫెక్షన్ ఖర్చుకు మరో రూ.30వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు..అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆక్వా రైతులకు ఇప్పుడు పిడుగులాంటి నిజం తెలిసి లబోదిబో మంటున్నారు. ఎన్నో ఆశలతో చెరువుల్లో సీడ్ వేసిన రైతులకు 40 రోజుల నుంచి 60 రోజుల కాల వ్యవధి దాటుతున్నా 200 కౌంట్‌ను దాటి రావడం లేదు. చెరువుల్లో రోజూ వారీ మేత చల్లడం, ఏరియేటర్ల నిర్వహణ, ఇతర మందులు వేయడం అన్నీ సజావుగా జరుగుతున్నా ఎదగని రొయ్యలను చూసిన రైతులు కంగారుపడుతున్నారు. ఏమయ్యిందా అన్న అనుమానంతో సర్టిఫైడ్ ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. దీంతో అసలు రంగు బయట పడింది. పరీక్షకు పంపిన రొయ్యల్లో ఈహెచ్‌పీ తెగులు ఉన్నట్లు వెల్లడైంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో చాలా మంది రైతులు బాపట్లకు చెందిన హేచరీ నుంచి సీడ్‌ను కొనుగోలు చేశారు. చెయ్యేరుకు చెందిన నాగు అనే రైతు ఈ హేచరీ నుంచి ఈ ఏడాది అక్టోబర్ 8, 9 తేదీల్లో 57.81లక్షల సీడ్‌ను కొనుగోలు చేశాడు. చెరువుల్లో వేసిన రొయ్యపిల్ల ఎటువంటి ఎదుగుదల కనిపించకపోయేసరికి అనుమానంతో నవంబర్ 6న శ్రీ కోనసీమ పీసీఆర్ ఆక్వా ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. రిజల్ట్‌లో ఈహెచ్‌పీ పాజిటీవ్ రాగా హేచరీ సీడ్ నాణ్యత లేనిదని తేలిందని రైతులు వాపోయారు. వారు సరఫరా చేసిన సీడ్‌లో నాణ్యత లేదని, ఈహెచ్‌పీ పాజిటీవ్ ఉన్న సీడ్ అని తెలిసినా కూడా సదరు హేచరీ ఉద్దేశ్యపూర్వకంగానే రైతులను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా తెగులు సోకిన సీడ్‌ను సదరు హేచరీ అంటగట్టడం వల్లనే తామంతా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నాణ్యత లేని సీడ్‌ను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకున్నబాపట్ల హేచరీపై నవంబర్ 22న కోనసీమ జిల్లా ఫిషరీష్ జేడీకు చెయ్యేరు రైతులు ఫిర్యాదు చేశారు. నాణ్యత కలిగిన సీడ్ అనిచెప్పి వ్యాధి ఉన్నది అంటగట్టిందని, నమ్మిన రైతులను మోసం చేయడమే కాకుండా రైతుల నష్టాలకు కారణం అయ్యిందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా నష్టపోయిన రైతులకు పూర్తి పెట్టుబడి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్టేట్ ఫిషరీస్ కో ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డికి చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.. ఈహెచ్‌పీ వ్యాధి సీడ్‌తో నష్టపోయామని చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ రైతుల ఫిర్యాదుతో బుధవారం ఎన్ఎస్‌పీఏడీ, సిప్ట్ బృందాలు తనిఖీలు చేశాయి. చెయ్యేరు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఈహెచ్‌పీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. చెయ్యేరులోని 8 అనుమానిత చెరువుల్లోనుంచి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దాదాపు అన్ని చెరువులు 40 నుంచి 60 రోజుల కల్చర్ దశలో ఉండగా 90 నుంచి 100 కౌంట్ ఉండాల్సి ఉండగా ఎదుగుదల లేక 180 నుంచి 200 కౌంట్ కనిపించింది. మొత్తం మీద నాణ్యత లేని సీడ్ వల్లనే రైతులు ఈ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఆక్వాకల్చర్‌లో (ముఖ్యంగా రొయ్య సాగులో) చాలా భయం కలిగించే వైరస్ ఈహెచ్‌పీ. ఇది ఒక మైక్రోస్పోరిడియన్ పరాన్నజీవి. ఇది వైరస్ కాదు కానీ చాలా మంది రైతులు దీన్ని "%జున్రూ% వైరస్" అనే అంటారు. ఈహెచ్‌పీ వల్ల రొయ్యల హెపటోపాంక్రియాస్ ని దెబ్బతీస్తుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. రొయ్యలు చిన్నగానే ఉండిపోతాయి, 60-80 రోజులకే 10-15 గ్రాములు కూడా రాకపోవచ్చు. మరణం ఎక్కువగా ఉండదు కానీ ఉత్పత్తి భారీగా పడిపోతుంది. 30 శాతం నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. రొయ్యలు పెరగడం ఆగిపోవడం, పొట్ట ఖాళీగా ఉండటం, గట్ కనిపించకపోవడం, రొయ్యల సైజు ఒకేలా లేకపోవడం, మెత్తని షెల్, శరీరం లేత రంగు, వైట్ ఫీకల్స్ కొన్నిసార్లు కలిసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈహెచ్‌పీ వ్యాధితో ఉన్న నాసీరకం సీడ్‌ను రైతులకు అంటగడుతున్న హేచరీ మోసాలపై ఏపీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈహెచ్‌పీ వ్యాధి ఉన్న సీడ్‌ను బాపట్లకు చెందిన హేచరీ అంటగట్టి మోసం చేసింది. దీనిపై ఇప్పటికే పిర్యాదు చేసినా అధికారులు ఆ హేచరీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు.

# ఓట్ల రాజకీయంలో కుదేలవుతున్న ఆర్థిక వ్యవస్థ !

సమాజాం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలను ప్రభుత్వాలు అస్సలు పట్టించుకోవడం లేదు. ఏదైనా ఘోరం జరినప్పుడు సంతాపం తెలియచేయడం. .తరవాత మర్చిపోవడం షరమామూలుగా మారింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో పాలనలో కొత్తదనం కనిపించడంలేదు. భవిష్యత్ నిర్మాణం దిశగా వారి ఆలోచనలు లేవు. అధికారం ఉందికదాని ప్రజాధానం వృధాగా ఖర్చు చేస్తున్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి కుప్పలు పెడుతున్నారు. కెసిఆర్, జగన్ బాటలోనే రేవంత్, చంద్రబాబు నాయుడుల పాలన సాగుతోంది. ఉట్టి కెగరలేనమ్మ ఆకాశానికి ఎగిరిందన్న రీతిలో పాలకుల తీరు ఉంది. తెలంగాణలో స్థానిక ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడ గ్రామాల్లో ప్రధానంగా కోతల బెడద విపరీతంగా ఉంది. గత సిఎం కెసిఆర్ కోతులు వాపస్ పోవాలె అని నినాదం ఇచ్చారు. అది అక్కడికే ఆగిపోయింది. కోతులుకూడా కెసిఆర్‌వి కోతలే అనుకున్నాయేమో గ్రామాలు వదలడం లేదు. గ్రామాలు మొదలుకుని పట్టణాల వరకు వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. మొన్నటికి మొన్న వీధి కుక్కల బారిన పడి ఓ మూగబాలుడు ఆస్పత్రి పాలయ్యాడు. వీటిని నిరోధించే కార్యక్రమం చేపట్టడం లేదు. కోతుల కారణంగా తెలంగాణ పల్లెల్లో జనజీవనం తీవ్ర ప్రభావం చూపుతోంది. పంటలు నాశనం అవుతున్నాయి. ఇళ్లన్నీ ధ్వంసం అవుతున్నాయి. ప్రజలపై పడి రక్కుతున్నాయి. దీంతో ప్రతి ఇల్లూ ఓ జైలులాగా తయారయ్యింది. ఇంటికి గేట్లు పెట్టుకుని ప్రజలు తాళాలు వేసుకుంటున్నారు. తినడానికి గతిలేని వారు కూడా ఇంటికో గేటు పెట్టుకోవడం తప్పనిసరి అయ్యింది. తాజాగా ఈ విషయాన్ని చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి లోక్‌సభలో ప్రస్తావించారు. తెలంగాణతో పాటు దేశం యావత్తూ సమస్య ఉందన్నారు. దీనిపై జాతీయ విధానం తీసుకోవాలని, కోతుల నిర్మూలన చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ ఆయన అధికారపార్టీ ఎంపి అయినా చెవిటివాడి ముందు శంఖం పూరించినట్లే. దీనిపై స్పందిస్తారని అనుకోవడానికి లేదు. ఎందుకంటే పార్లమెంట్ ఆవరణలోకి కుక్కతో వచ్చారని కాంగ్రెస్ ఎంపి రేణుకాచౌదరిపై అధికార పార్టీ ఎంపి జగదాంబికాపాల్ రచ్చ చేశారు. ఇలాంటివి చేయడం సులభమే కానీ..వీధి కుక్కల బెడదను తప్పించే ప్రయత్నం మాత్రం చేయరు. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత బస్సు పేరుతో వందలకోట్లు తగలేస్తున్నారు. ఉచిత బస్సు బదులు టిక్కెట్ల రేట్లు తగ్గించి, రోడ్లు వేసి, బస్ సర్వీసులను పెంచితే ప్రజలందరికీ ఉపయోగం. ఇవన్నీ ఎందుకు చర్చించాల్సి వస్తోందంటే సామాజిక సమస్యలపై ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యంగా ఉంటున్నాయి. గ్రామాల్లో కోతులు నిర్మూలించే వారికే ఓటు వేస్తామని పలు గ్రామాల్లో ప్రకటనలు చేస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటు. దీనిగురించి ఆలోచించాలి. ఇదొక్కటే కాదు..ఉచితాలపై ఆలోచించాలి. సమాజాన్ని నిర్వీర్యం చేస్తున్న ఉచిత పథకాలపై ఆలోచన చేయాలి. లేకుంటే దేశం అధోగతి పాలు కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పోటీపడి అమలు చేసే ఉచిత పథకాల వల్ల అభివృద్ధి కుంటు పడుతుందని గుర్తించాలి. అప్పులు చేసి ఉచిత పథకాలను అమలు చేయడం మంచిది కాదని వీరు గుర్తించడం లేదు. ఉచిత బియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి. ఇవే కాకుండా దండగమారి ఖర్చులు కూడా తగ్గించాలి. హెలికాప్టర్లు, ప్రత్యేక విమానాల ఖర్చులు కూడా వేలకోట్లల్లో ఉంటున్నాయి. రాజకీయ నాయకులు తమ పర్యటనలు, వ్యక్తిగత ఖర్చులు చూస్తే గుండె గుభేల్ మంటోంది. మాజీ సిఎం కెసిఆర్ ఐటి రిటర్న్ కూడా ప్రభుత్వ డబ్బులతోనే వెళ్లదీసారు. అసెంబ్లీకి రాకున్నా జగన్,కెసిఆర్ లక్షల్లో జీతాలు పొందుతున్నారు. నిజానికి ఇవన్నీ తగ్గించు కోవాల్సిందే. ప్రజలనుకూడా ఉచిత పథకాలతో సోమరిపోతులను తయారుచేయడం తప్ప మరోటి కాదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అభివృద్ధికి సూచిక కానేకాదు. ఈ పథకాన్ని అమలుచేయాలని మహిళలెవరూ కోరలేదు. దీనిని గొప్పగా ప్రకటించుకుని ఇన్ని వందల కోట్లు ఆర్టీసికి కట్టామని చెప్పు కోవడం సిగ్గుచేటు. అర్హులైన పేదవారి అభివృద్ధికి ప్రభుత్వాలు నిర్మాణాత్మకమైన సహాయ సహకారాలు అందించడంలో తప్పులేదు. అయితే ప్రజలను సోమరిపోతులుగా మార్చే ఉచిత పథకాలు ప్రగతిని దెబ్బతీస్తాయి. ఉచిత పథకాల వల్ల అనర్హులు సైతం వాటిని పొందడం ఎలా అని చూస్తున్నారు. తప్పుడు మార్గాలు అవలంబించి తమ పేర్లు పథకాల్లో ఉండేలా పైరవీలు చేస్తున్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఒరింగేదమి లేదు. ఆ డబ్బులను రోడ్లు బాగు చేయడానికి, బస్ టిక్కెట్ రేట్లను తగ్గించి, సర్వీసులను పెంచడానికి ఉపయోగిస్తే బాగుండేది. చార్జీ చెల్లించి ప్రయాణం చేయలేని వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, మహిళలకు ఈ సౌకర్యం కల్పిస్తే అభ్యంతరం ఉండదు. కానీ అందరినీ ఒకే గాటన కట్టి అమలు చేయడం సరికాదు. ప్రభుత్వ ఉద్యోగులైన స్త్రీలు, ఆర్థికంగా ఉన్న స్త్రీలు ఈ పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఒక రకంగా చెప్పాలంటే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అనవసర ప్రయాణాలు పెరిగాయి. దేశ ఆర్థిక వ్యవస్థకు ఎంత నష్టం కలిగినా ఫరవాలేదు, మా పార్టీ ఎన్నికల్లో గెలవాలనే దుర్నీతిని రాజకీయ పార్టీలు అనుసరించి, ఉచిత పథకాలను అమలు చేస్తున్నాయి. వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్ల విషయంలో అనేక అవకతవకలు బయటపడు తున్నాయి. వాస్తవిక వయసును తగ్గించి, బోగస్ ఆధార కార్డులు పొంది, వృద్ధాప్య పింఛన్లు పొందుతున్న కేసులు ఎన్నో ఉన్నాయి. అంగవైకల్యం లేకపోయినా, డాక్టర్లను మేనేజ్ చేసి అనేకమంది వికలాంగుల పింఛన్లు పొందుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక రేషన్ కార్డులు, బియ్యం జనాభాను మించి అమలు అవుతున్నాయి. రేషన్ కార్డుల ద్వారా పంపిణీ చేసే బియ్యం మాఫీయాలకు ఆదాయ వనరుగా మారింది. ఎపిలో పోర్టు నుంచి టన్నులకొద్దీ బియ్యం తరలినట్లు ప్రభుత్వమే గుర్తించింది. ప్రభుత్వం కిలో బియ్యానికి 42 రూపాయలు ఖర్చు చేస్తోంది. రేషన్ బియ్యం తినడానికి ఇష్టపడని ప్రజలు కేజీ 12 రూపాయల వంతున బయట అమ్ముకుంటున్నారు. వేల కోట్ల రూపాయలు ప్రజాధనం ఇలా వృథా అయిపోతోంది. ఈ విషయంలో పత్రికలు గానీ, రాజకీయ నాయకులు గానీ, ప్రభుత్వ అధికారులు గానీ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గానీ, జాతీయవాద సంస్థల నాయకులు గానీ చర్చించడం లేదు. ఎక్కడ తమ ఓట్లు పోతాయో అన్న భయం వారిని వెన్నాడుతోంది. అందుకే విపక్షంలో ఉన్నవారు సైతం ఉచిత పథకాలు మరిన్ని అమలుకు పట్టుబడుతున్నారు. ఉచిత పథకాలకు ఖర్చు చేసే ధనాన్ని మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే రాష్ట్రాలు బాగుపడతాయి. విద్య,వైద్యరంగాలకు ఖర్చు చేయాలి. రోడ్లు అభివృద్ధి చేయాలి. కొతులు, కుక్కులను తరిమేందుకు ఉపయోగించాలి. దోమల నివారణకు ఉపయోగిం చాలి. చెత్త వేయకుండా నిరోధించాలి. ఇలా దీర్ఘకాలిక ప్రయోజనాలు నెరవేరుతాయి. అప్పుడే రాష్ట్రలు స్వయంశక్తితో ముందుకు సాగుతాయి. ఇందుకోసం ప్రజలే నడుం బిగించాలి.





# కుళ్లుకుంటున్న ట్రంప్

మనం బాగుపడితే చాలు ఎవడు ఏమైతే మనకేంది అనుకునేవారు ప్రపచంలో చాలా మంది ఉన్నారు. అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఈ కోవకు చెందినవాడే. అందకే ఆయన ఎన్నికల్లో కూడా అమెరికా ఫస్ట్ నినాదంతో గెలిచారు. అమెరికా కోసం ప్రపంచ దేశాల దిగుమతులపై టారిఫ్‌లు విధించారు. ఇక ప్రపంచంలో ఏ దేశం ఎదిగినా అమెరికాకు కడపు మంట ఆగదు. అందుకే ట్రంప్ ఇటీవల మన ఎకానమీని డెడ్ ఎకానమీ అని ఏడుపు మొదలు పెట్టాడు. ఆయన ఏడుపు పుణ్యమో ఏమో మన రూపాయి పతనం అవుతోంది. ఇక ఇదే సమయంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు వచ్చారు. 'భారత%-%రష్యా సంబంధాలు ప్రత్యేకమైనవి, ఎవరికీ వ్యతిరేకం కాదు' అని ప్రకటించారు.పుతిన్ 'అమెరికా రష్యా చమురు కొనకుండా ఆపమని చెప్తుంటే, వారు మా అణు ఇంధనం కొంటున్నారు కదా?' అని ప్రశ్నించారు. భారత్ రష్యాతో సంబంధాలు కొనసాగిస్తూ దౌత్య స్వతంత్రత్వాన్ని కాపాడుతోందని స్పష్టం చేశారు. పాశ్చాత్య ఆంక్షలు ఇరుదేశాల బంధాన్ని బలహీనపరచలేవని ధైర్యంగా ప్రకటించారు.

మోదీ ప్రభుత్వం ట్రంప్ ఒత్తిడికి లొంగకుండా రష్యాతో వాణిజ్య, రక్షణ ఒప్పందాలు కొనసాగిస్తోంది. చైనా, పాకిస్తాన్‌కు కూడా ఈ ప్రకటన హెచ్చరికగా మారింది. భారత్ స్వయం శక్తిగా అవతరించి, ప్రపంచ దేశాలు సంబంధాల కోసం ముందుకు రావాలని పుతిన్ సందేశం.పుతిన్ పర్యటన సందర్భంగా జరిగే ఒప్పందాలు అమెరికా, యూరోప్ దేశాల స్పందనలకు దారితీస్తాయి. భారత్ దౌత్య విధానం ద్వంద్వ స్థితిని అధిగమించి స్వతంత్రంగా ముందుకు సాగుతోంది. ట్రంప్ తన సొంత ఎజెండాతో భారత్‌ను అణచివేయాలని చూస్తున్నారు. కానీ మోదీ మౌనంగా అన్నింటికీ సమాధానం ఇస్తున్నారు. ఇక భారత గడ్డపై పుతిన్ చేసిన వ్యాఖ్యలు ఇటు ట్రంప్‌తోపాటు, పాకిస్తాన్, చైనాకు కూడా ఒక హెచ్చరిక. ఇపుడు భారత్ స్వయం శక్తిగా అవతరించింది. ఏ దేశమైనా భారత్ తో సంబంధాల కోసం ముందుకు రావల్సిందే.

# ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రోసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయించారు. చాలా చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యధేచ్ఛగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.రాజోలు మండలం తాటిపాక గ్రామంలో అశోక్ లేలాండ్ వ్యానులో మండపేటకు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. రేషన్ డీలర్ సత్యనారాయణ వద్ద నుంచి ఈ వ్యాను బియ్యం లోడుతో బయలుదేరగా అడ్డుకుని పీడీఎస్ బియ్యంగా నిర్ధారించారు. పీడీఎస్ బియ్యం లోడుతో ఉన్న వ్యాన్ సీజ్ చేసిన పోలీసులు రేషన్ డీలర్ సత్యనారాయణ, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఎటువంటి పటిష్ట చర్యలు తీసుకుంటున్నప్పటికీ పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా ఆగడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ప్రముఖంగా రేషన్ డీలర్లు పాత్ర చాలా కీలకంగా ఉందని ఇటీవల జరిగిన ఘటనల్లో స్పష్టం అవుతోంది. రేషన్ డిపోలకు వచ్చిన సరకును ఈ పోస్ యంత్రాల ద్వారా కార్డుదారుని వేలి ముద్రలను తీసుకుని రేషన్ ఇవ్వాల్సి ఉండగా చాలా మంది రేషన్ బియ్యం తినక ఎంతో కొంతకు రేషన్ డీలరుకు విక్రయించేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. ఆ బియ్యాన్ని పెద్ద మొత్తంలో కూడబెట్టి ఇలా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలించే ముఠాకు లాభానికి అమ్ముకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పీడీఎస్ బియ్యం పక్కదారి పట్టడానికి కొంత మంది కార్డు దారులు పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తుండగా ఇదే అదనుగా తక్కువ ధరకు కొనుగోలుచేసిన బియ్యాన్ని అధిక రేట్లకు అమ్ముకుంటున్న కొంత మంది రేషన్ డీలర్లు కూడా కారణంగా నిలుస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..పీడీఎస్ బియ్యం పట్టుబడ్డ వారిపై 6ఏ కేసులు నమోదు చేస్తున్నారు అధికారులు. ఈ సెక్షన్లపై నమోదైన కేసుల్లో చాలా మంది చాలా సునాయాసంగా బయట పడగలగడం వల్ల బయటకు వచ్చి మళ్లీ ఇదే అక్రమ మార్గంలో వెళ్తున్నారు. అందుకే చాలా మంది పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాలో పట్టుబడ్డ వారిలో ఎక్కువగా పాత నేరస్తులే ఉండడం పరిపాటిగా మారింది. గతంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఓ సందర్భంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేసేవారిపై క్రిమినల్ కేసులు నమోదుచేస్తామని హెచ్చరించారు. ఈతరహా చట్టాల అమలుతోనే ఎంతో కొంత పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా కట్టడి అయ్యే అవకాశాలున్నాయని, లేకపోతే అక్రమ మార్గంలో తరలిపోతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డకట్ట వేయలేమని పలువురు హితవు పలుకుతున్నారు..

# లేడీ ఓరియెంటెడ్ కథకు గ్రీన్‌సిగ్నల్?

కథాంశాల ఎంపికలో కొత్తదనం, పాత్రలపరంగా వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ దక్షిణాదిలో తిరుగులేని ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది సాయిపల్లవి. ఈ ఏడాది ‘తండేల్’తో ప్రేక్షకుల్ని అలరించిందీ భామ. ప్రస్తుతం హిందీలో భారీ పౌరాణిక చిత్రం ‘రామాయణ’లో నటిస్తున్నది. తాజా సమాచారం ప్రకారం తెలుగులో ఈ అమ్మడు ఓ మహిళా ప్రధాన చిత్రంలో నటించబోతున్నట్లు తెలిసింది. గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారని సమాచారం. బలమైన భావోద్వేగాలతో వెండితెరపై కథల్ని ఆవిష్కరిస్తుంటారు దర్శకుడు గౌతమ్ తిన్ననూరి. సాయిపల్లవిని దృష్టిలో పెట్టుకొని ఆయన ఓ అద్భుతమైన లేడీ ఓరియెంటెడ్ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారట. ఇటీవలే సాయిపల్లవికి కథ వినిపించారని, ఆమె ఈ సినిమాకు సూత్రప్రాయంగా అంగీకరించిందని ఫిల్మ్‌నగర్ టాక్. ఈ చిత్రాన్ని గీతా ఆర్ట్స్ నిర్మించనుందని సమాచారం. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్ర బృందం నుంచి అధికారి క ప్రకటన రావాల్సిందే.





# శంకరవరప్రసాద్ వచ్చేది ఆరోజే!

చిరంజీవి కథానాయకుడి అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన చిత్రం ’మన శంకరవరప్రసాద్‌గారు’. నయనతార కథానాయిక. వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. జనవరి 12న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్రంలో ’హుక్ స్టెప్’ సాంగ్‌ను విడుదల చేశారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఈ సాంగ్‌ను టెలికాస్ట్ చేయగా, అభిమానులే కాదు, వెంకటేశ్, అనిల్ రావిపూడి కూడా ఈ పాటకు డ్యాన్స్ వేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చిన ఈపాటను బాబా సెహగల్ ఆలపించారు. ఇప్పటివరకూ ఈ చిత్రం నుంచి వచ్చిన పాటల్లో ఇదే హైలైట్ కావడం గమనార్హం. అంతేకాదు, సోషల్‌మీడియాను కూడా ఓ ఊపు ఊపేయడం ఖాయం.

## ఎన్టీఆర్‌తో కార్తికేయ సినిమా



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎప్పటినుండో ఓ కథ రెడీ చేస్తున్నారు. అదే లార్డ్ కార్తికేయ సుబ్రహ్మణ్య స్వామి కథ. ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసినట్టు వార్తలు ఎప్పటినుండో వినిపిస్తున్నాయి. అయితే ఈ సినిమాను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో చేస్తున్నట్టు లాంగ్ బ్యాక్ ఒక అనౌన్స్ మెంట్ కూడా ఇచ్చారు. హ్యాట్రిక్స్ హిట్స్ తర్వాత అల్లు అర్జున్– త్రివిక్రమ్ కాంబోలో ఒక భారీ మైథలాజికల్ చిత్రానికి శ్రీకారం చుట్టారు. కాని పుష్ప హిట్ తర్వాత త్రివిక్రమ్ సినిమా నుండి బన్నీ స్టెప్ అవుట్ అయ్యాడు. ఆ ప్లేస్ లోకి జూనియర్ ఎన్టీఆర్ వచ్చి చేరాడు. భారీ విజువల్స్, గ్రాండ్ సెట్స్, గ్లోబల్ స్టాండర్డ్స్‌తో రూ.1000 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమా ఉంటుందని ఇండస్ట్రీ సర్కిల్స్ లో వినిపించింది. . త్రివిక్రమ్ మార్క్ షార్ప్ డైలాగ్స్, మైథలాజికల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాను ప్రపంచ స్థాయి ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని రూపొందించనున్నారని టాక్ నడిచింది. అయితే ఇటీవల ఈ కథ మళ్లీ అల్లు అర్జున్ కాంపౌండ్ లోకి వచ్చిందని బాలీవుడ్ నుండి ఫీలర్లు వదిలారు. దాంతో ఈ సినిమాపై గందరగోళం నెలకొంది. తాజాగా సితార నాగవంశీ అనగనగ ఒక రాజు ట్రైలర్ ఈవెంట్ లో మాట్లాడుతూ ’ కాలర్ లు ఎగరేయడం ఇప్పుడు ఎందుకులే. మే నెల నుండి కాలర్ ఎగరేద్దాం అని చెప్పాడు. దాంతో ఈ మూవీ జూనియర్ ఎన్టీఆర్ తోనే ఉంటుందని చెప్పకనే చెప్పేసాడు నాగవంశి. అన్ని అనుకున్నట్టు జరిగితే 2027 ఫిబ్రవరి లేదా మార్చిలో ఎన్టీఆర్ – త్రివిక్రమ్ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది.

# నేడు థియేటర్లలోకి ది రాజాసాబ్ మూవీ

## ప్రభాస్ అభిమానులకు సంక్రాంతి పండగ

మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ చేస్తూ వచ్చానని మార్పు కోసమే ’ది రాజాసాబ్’లాంటి సినిమా చేశానని అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా మారుతీ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ హారర్ థ్రిల్లర్ ఇది. మాళవిక మోహనన్, రిద్ధి కుమార్, నిధి అగర్వాల్ కీలక పాత్రలు పోషించారు. సంజయ్ దత్ ప్రతినాయకుడిగా నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 9న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. నేడు సినిమా విడుదల కానుండడంతో థియేటర్ల వద్ద ప్రభాస్ అభిమానుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా ’స్పిరిట్’ డైరెక్టర్ సందీప్‌రెడ్డి వంగాతో ప్రభాస్, కథానాయికలు ముచ్చటించారు. సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఒక తరహా కథలకు అలవాటు పడిన హీరోలు అంత త్వరగా మార్పును కోరుకోరని, ’ది రాజాసాబ్’లాంటి సినిమా చేయడానికి కారణం ఏంటని ప్రభాస్‌ను సందీప్ అడిగారు. అందుకు ఆయన స్పందిస్తూ.. ’నా కెరీర్ మొదటి నుంచి యాక్షన్ ఫిల్మ్స్ ఎక్కువగా చేశా. ఒకే జానర్ ఫిల్మ్స్ చేసి బోర్ కొట్టేసింది. ఆ మార్పు కోసమే 15ఏళ్ల కిందట ’డార్లింగ్’ చేశా. ’ఇది వర్కవుట్ అయ్యే సినిమా కాద’ని అందరూ అన్నారు. కానీ, బాగా ఆడింది. ఇప్పుడు భారతీయ ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేయాలి. అందుకే ఇది ప్రయత్నించా. ఇది బామ్మ–మనవడి కథ. ఇందులో బామ్మ భర్త విలన్. అనుకోని పరిస్థితుల్లో ఆ పాడుబడిన మహల్‌కు వెళ్లాల్సి వస్తుంది. అది ఎందుకనేది సినిమా చూడాలి. ఇందులో ’ది రాజాసాబ్’గా నటించేది నేనే. సినిమా ప్రారంభ సమయంలో రెండు, మూడు టైటిల్స్ అనుకున్నాం. చివరకు ’ది రాజాసాబ్’ ఓకే చేశాం‘అని ప్రభాస్ చెప్పారు. ఈ సందర్భంగా ’స్పిరిట్’ మూవీ పోస్టర్ గురించి చర్చ జరిగింది. ‘బాహుబలి’ చేసిన ఒక హీరోను ఎలా ప్రజెంట్ చేయాలా? అని చాలా ఆలోచించి ఇప్పుడున్న లుక్‌ను విడుదల చేశాం. ప్రభాస్ చేతిలో ఉన్న గ్లాస్ గురించి సోషల్‌మీడియా బాగానే చర్చ జరిగింది. అది ఒక లీటర్ బాటిల్. ఆయన చేతిలో అది గ్లాస్‌లాగానే కనిపిస్తుంది. ఆ సీన్ చాలా ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది.







## ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అనగనగా ఒక రాజు

రాజుగారి పెళ్లి ఏడుతరాలు గుర్తిండిపోతుందంటూ నవ్వులు పూయిస్తున్నారు నవీన్ పొలిశెట్టి. ఆయన ప్రధానపాత్రలో మారి తెరకెక్కించిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ’అనగనగా ఒక రాజు’ . మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా సందడి చేయనున్నారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అందులో నవీన్ తన మార్క్ కామెడీతో ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే పలు విజయవంతమైన చిత్రాలు అందించిన నవీన్ ఇప్పుడు అనగనగా ఒకరాజుతో వస్తున్నాడు.




## భర్త మహాశయులకు విజ్ఞప్తి’తో వస్తోన్న రవితేజ

’భర్త మహాశయులకు విజ్ఞప్తి’ అంటూ ఈ సంక్రాంతికి సందడి చేయడానికి రవితేజ సిద్ధమయ్యారు. ఆయన కథానాయకుడిగా కిషోర్ తిరుమల దర్శకత్వంలో రూపొందిన ఎంటర్‌టైనర్ ’భర్త మహాశయులకు విజ్ఞప్తి’. ఆషికా రంగనాథ్, డింపుల్ హయాతీ కథానాయికలు. జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇద్దరి భామల మధ్య నలిగిపోతోన్న వ్యక్తిగా రవితేజ తన మార్క్ కామెడీతో అలరిస్తున్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.